# కొత్తగూడెంలో ఫ్యామిలీ కోర్టు, ఎస్.సి., ఎస్.టి కోర్టు, లేబర్ కోర్టు ఏర్పాటు చేయాలి

## - హై కోర్టు న్యాయమూర్తికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ విజ్ఞప్తి

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి2) కొత్తగూడెంలో ఫ్యామిలీ కోర్టు, ఎస్.సి., ఎస్.టి కోర్టు, లేబర్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్ కి కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరపున వినతి పత్రం అందచేసారు. కొత్తగూడెం కోర్టుల తనిఖీ నిమిత్తం వచ్చిన హై కోర్టు న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగంధర్ మర్యాద పూర్వకంగా కలిసి బార్ అసోసియేషన్ హాలుకు ఆహ్వానించి వినతి పత్రం అంద చేసారు. కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఎనిమిది కోర్టుల్లో తీవ్రమైన సిబ్బంది కొరత ఉందని, ఆ ఖాళీలను భర్తీచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 సంవత్సరంలో కొత్తగూడెం కోర్టుకు మంజూరు చేసి ఖర్చు కాకుండా ఉన్న అరవై లక్షల రూపాయలును పునరుద్ధరించి పైన తెల్పిన ఎస్సీ/ఎస్టీ కోర్టు, ఫ్యామిలీ కోర్టు నిర్వహణ కోసం తాత్కాలికంగా నిర్మాణాలకు వినియోగించాలని కోరారు. కొత్తగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిని నియమించాలని, పది ఎకరాల స్థలంలో నూతన కోర్టు భవనాలు నిర్మించాలని, మొదటి అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టును జిల్లా కోర్టు ప్రధాన భవంతి ప్రాంగణం లోకి మార్చాలని కోరారు.

ఏజెన్సీ కోర్టులకు రెగ్యులర్ జ్యుడీషియల్ ఆఫీసర్ల నియమించాలని, ఏజెంట్ టు గవర్నమెంట్ (జిల్లా కలెక్టరు) కోర్టు, స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ మరియు సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ (మొబైల్ కోర్ట్) పని తీరుపై ఎప్పుయికప్పుడు హై కోర్టు పర్యవేక్షణ చేయాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు



కోరారు. కొత్తగూడెంలో ఫ్యామిలీ కోర్టు, ఎస్.సి., ఎస్.టి కోర్టు, లేబర్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్ కి కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరపున వినతి పత్రం అందచేసారు. కొత్తగూడెం కోర్టుల తనిఖీ నిమిత్తం వచ్చిన హై కోర్టు న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగంధర్ మర్యాద పూర్వకంగా కలిసి బార్ అసోసియేషన్ హాలుకు ఆహ్వానించి వినతి పత్రం అంద చేసారు. కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఎనిమిది కోర్టుల్లో తీవ్రమైన సిబ్బంది కొరత ఉందని, ఆ ఖాళీలను భర్తీచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 సంవత్సరంలో కొత్తగూడెం కోర్టుకు మంజూరు చేసి ఖర్చు కాకుండా ఉన్న అరవై లక్షల రూపాయలును పునరుద్ధరించి పైన తెల్పిన ఎస్సీ/ఎస్టీ కోర్టు, ఫ్యామిలీ కోర్టు నిర్వహణ కోసం తాత్కాలికంగా నిర్మాణాలకు వినియోగించాలని కోరారు. కొత్తగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిని నియమించాలని, పది ఎకరాల స్థలంలో నూతన కోర్టు భవనాలు నిర్మించాలని, మొదటి అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టును జిల్లా కోర్టు ప్రధాన భవంతి ప్రాంగణం లోకి మార్చాలని కోరారు. ఏజెన్సీ కోర్టులకు రెగ్యులర్ జ్యుడీషియల్ ఆఫీసర్ల నియమించాలని, ఏజెంట్ టు గవర్నమెంట్ (జిల్లా కలెక్టరు) కోర్టు, స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ మరియు సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ (మొబైల్ కోర్ట్) పని తీరుపై ఎప్పుయికప్పుడు హై కోర్టు పర్యవేక్షణ చేయాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సత్కారం

కామారెడ్డి బ్యూరో మార్చి 2 (వాయిస్ టుడే) కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం,3 మార్చ్, 2024న తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మూదం శంకర్ పటేల్ శనివారం తెలిపారు. కామారెడ్డి జిల్లా నుండి టిఎం కే జే ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉదయం 11 గంటలకు శుభ మంగళ కన్వెన్షన్ కమాన్ టు హైదరాబాద్ రోడ్డులో నిర్వహిస్తున్న సమావేశానికి జిల్లాలోని పాత్రికేయ ప్రతినిధులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.



## మందమర్రిలో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

మందమర్రి మార్చి 2 (వాయిస్ టుడే) మందమర్రి లో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మందమర్రి జిఎం మనోహర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ... గతంలో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సెంటర్ మందమర్రి ఏరియా కేకే .1 లో ఏర్పాటు చేశారు. అక్కడి నుంచే ప్రతి ఒక్క కార్మికుడు సర్టిఫికెట్లు పొందేవారు. ఈ మధ్యకాలంలో బెల్లంపల్లి, మందమర్రి కార్మికులను ఇబ్బంది పెట్టే విధంగా గోదావరిఖనికి వెళ్లి అక్కడి నుండి ట్రైనింగ్ సెంటర్లకు హాజరయ్యి అక్కడి నుండి ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు పొందాలని నిబంధనలు తీసుకువచ్చింది యాజమాన్యం కాబట్టి చాలామంది కార్మికులు దాదాపు 40 కిలోమీటర్ల దూరం వెళ్లి రావడం కార్మికులకు ఇబ్బందికి గురి కావడం జరుగుతుందని, కాబట్టి శ్రీరాంపూర్ బెల్లంపల్లి మందమర్రి లోని కార్మికులకు ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సెంటర్లు మందమర్రి లో ఏర్పాటు చేస్తే మరి కొంత మందికి మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్. వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, సెక్రటరీ వెంకటేష్ ,బోయిన సందీప్, నాయకులు అల్వాల సంజీవరావు, ఆర్గనైజర్ చైతన్య, కలవల శ్రీనివాస్ దుర్గం రాంబాబు, మహేందర్ పాల్గొన్నారు.



## మార్చి 6న పాలమూరులో కాంగ్రెస్ పార్టీ ప్రజా దీవెన సభ

### సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యేలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 2బీ మహబూబ్ నగర్ నుంచి పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించనున్నది. మార్చి 6వ తేదీన సాయంత్రం 4 గంటలకు మహబూబ్ నగర్ పట్టణంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో పాలమూరు ప్రజా దీవెన సభ"నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు.పాలమూరు ప్రజాదీవెన సభతోనే ఎన్నికల శంఖా రావం పూరించనున్నారు.ఆ తర్వాత ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో భారీ బహిరంగ సభలు ఏర్పాటుకు పార్టీ కసరత్తు చేస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్ల మెంట్ సెగ్మెంట్‌లలో 14 సీట్లను కైవసం చేసుకోవాలని పార్టీ బలంగా పనిచేస్తున్నది. ఇప్పటికే రెండుసార్లు సీఎంతో భేటీ అయిన స్క్రీనింగ్ కమిటీ, ఒకటి రెండు రోజుల్లో ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌కు మూడు పేర్లు చొప్పున సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి జాబితాను పంపనున్నారు. ఆతర్వాత ఏఐసీసీ నుంచి అభ్యర్థులు లిస్టు ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాక్ కంటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే, జి మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే, అనిరుద్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి... - సమస్య గొప్పదా..? పరిష్కారం గొప్పదా...?

**- తిమ్మిని బమ్మి చేస్తున్న అధికారులు....?**

**- చేతులు తడపందే పని కాని వైనం కామారెడ్డి నైజం..?**

**- కామారెడ్డి జిల్లాలో పాత్రికేయుల పాత్ర శూన్యమైన...!**




కామారెడ్డి బ్యూరో మార్చి 2 (వాయిస్ టుడే) సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి.సమస్య గొప్పదా..? పరిష్కారం గొప్పదా...?తిమ్మిని బమ్మి చేస్తున్న అధికారులు....?చేతులు తడపందే పని కాని వైనం కామారెడ్డి నైజం..? పాత్రికేయుల పాత్ర జిల్లాలో శూన్యమైన....? రాస్తే రాసుకోండి అందరికి ముడుపులు మూడుతున్నాయి..? మీరు రాసిన పర్వాలేదు అక్రమార్కుల పెత్తనం దానికి తోడు అధికారుల పనితీరు, రాజకీయ పైరవీలు, గతంలో ఉన్న ఉన్నత స్థానాలను కామారెడ్డి జిల్లా దక్కించుకుంటుందా...? అనే మీమాంస నెలకొంది, నిజాయితీగా పనిచేస్తున్న పాత్రికేయులను తప్పుతోవ పట్టిస్తున్న పనుమంతులు జిల్లాలో అనేక మంది ఉన్నారు. స్థానికంగా ఉండకపోవడం ఒక వంతు అయితే, సమయపాలన పాటించకపోవడం, వారి వ్యక్తిగత పనిపై వెళ్లి, ఫీల్డ్ విసిట్ లో ఉన్నామని సమాధానం ఇవ్వడం సాంప్రదాయంగా మారింది.

## బదిలీపై వెళ్తున్న సిఐకి సత్యమేవ జయతే ప్రెస్‌క్లబ్ ఘనంగా సత్కారం



అశ్వాపురం, మార్చి 2 (వాయిస్ టుడే) శాంతి భద్రతలను పరిరక్షించడంలో మండలంలో తనదైన ముద్ర వేసుకొని బదిలీ పై వెళ్తున్న సిఐ రవీందర్ కి శనివారం నాడు సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి అధికారికి సాధారణంగా బదిలీలు సర్వసాధారణమని, అయితే సీఐగా విశిష్టమైన సేవలను అందించి ఎన్నో కీలకమైనటువంటి కేసులను చాకచక్యంగా నిర్వర్తించారని వారిని కొనియాడారు. ప్రతి ఒక్క కేసును ఒక సవాల్ గా తీసుకొని పోలీసు శాఖలో ప్రతి అంశానికి క్షేమంగా లోతుగా విశ్లేషించి ఒక సిస్టం మ్యా టిక్ గా చర్యలు తీసుకుంటారని ఎలాంటి సమస్య అయినా సమర్థవంతంగా ఎదుర్కొని పరిష్కరిస్తారని అన్నారు. సీఐగా రావడానికి మండలంలోని శాంతి భద్రత అంశాలు సున్నితమైన విషయాలు పోలీసులను సమగ్రంగా తెలుసుకొని పోలీస్ శాఖలు పలు రకాల కేసులను పరిష్కరిస్తూ విజయవంతం చేయడంలో ఆయన చాలా కృషి చేశారని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కువగా నిమగ్నమైనప్పటికీ ఆయన కుటుంబ జీవితానికి కూడా తగిన సమయం కేటాయిస్తారని, అన్నారు. పోలీస్ అధికారులు ఇబ్బంది అనునిత్యం రహదారులపై శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది ప్రధాన భూమిక పోషించారని పోలీస్ అధికారులు మరియు వారి వారి విధులను ఎంతో నిబద్ధతగా విధులు నిర్వహించారని వారు తెలియజేశారు. ఆయన బదిలీపై వెళ్తున్న తనదైన శైలిలో ఉత్తమ పోలీసు సేవలు అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు పి రామిరెడ్డి, కె.వి.రెడ్డి, మురళి, అశ్వాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్ మార్చి 2 (వాయిస్ టుడే) క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు శనివారం శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జంగం కళ, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు పొలం సత్యనారాయణ, పనస రాజయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్ఫూర్తి ప్రదాత.. మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాద రావు

### శాసనసభకు వన్నె తెచ్చిన నాయకుడు

### సర్పంచ్ నుండి స్పీకర్‌గా ఎదిగిన మహానేత: జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

సూర్యాపేట ,మార్చి 2(వాయిస్ టుడే ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను కలెక్టర్ కాన్ఫిరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడుకులలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్.పి. రాజేష్ మీనా తో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు న్యాయువాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారాని , తన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవాపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైనారని అన్నారు. 1984 ఎన్నికలలో మొదటి సారి మంథని నుండి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రావు ప్రజల మన్ననులు ఎన్నో పొందారని అన్నారు. శాసన సభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవిని అధిష్టించి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారాన్ని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడినారు. ఒక ప్రక్క స్పీకర్ గా విధులు నిర్వహిస్తూ తన మంథని నియోజకవర్గ అభివృద్ధిని అన్ని రంగాలలో ముందు ఉంచారని పేర్కొన్నారు. 1994 లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే1999 ఏప్రియల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారం వెళ్లి వచ్చే అటవీ మార్గంలో ఆయన మృత్యువు నక్సల్స్ రూపంలో విగత జీవిని చేసిందని ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.అదికారులు మహనీయుని గురించి క్రింది స్థాయి సిబ్బందికి కూడ తేలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వి వి అప్పారావు, మధుసూదన్ రాజు, శంకర్, ఆశోక్, జియం ఇండస్టిస్ సితారాం, డియస్ఓ మోహన్ బాబు, TNGO జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

కామారెడ్డి బ్యూరో మార్చ్2 (వాయిస్ టుడే) కామారెడ్డి పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కామారెడ్డి పట్టణ సీఐ కే చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి శనివారం ఉదయం 11 గంటల 45 నిమిషాల సమయంలో పీఎంహెచ్ కాలనీ లో పోచయ్య ఇంటి ముందు ఉన్న డ్రైనేజ్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి (40) సంవత్సరాల లోపు,వ్యక్తి మరణించిట్లు, మృతదేహం పాక్షికముగా కుళ్ళిపోయినట్టుగా ఉందని కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.నీలం రంగు టీ షర్టు, నీలం రంగు నైట్ ప్యాంటు ధరించి ఉందని, ఎడమ చేయికి రాగి కడియం ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




## పాఠశాలలో ఘనంగా ప్రొఫెషన్స్ డే వృత్తి వేడుకలు

మహబూబ్ నగర్ జిల్లా, మార్చ్ 2: జడ్చర్ల/ మున్సిపాలిటీ పరిధిలోగల సంస్కార్ పాఠశాల నందు విద్యార్థుని, విద్యార్థులు భవిష్యత్తులో వారు కావాలనుకున్న వృత్తులు కలెక్టర్, డాక్టర్, ఇంజనీర్,ఆర్మీ ఆఫీసర్, పోలీస్, లాయర్, డీఈవో, ఎంఈఓ, టీచర్, వ్యవసాయ దారులు, పైలెట్, ఫోటోగ్రాఫర్, సైంటిస్ట్, ప్రొఫెసర్, గార్డినర్, ఫైర్ మాన్, డెంటిస్ట్, పారామెడికల్,నర్స్,సర్జన్ వంటి వృత్తులను భవిష్యత్తులో నిర్వహిస్తామని వారు వేషధారణలో చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిల్ప మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత స్థానానికి ఎదిగేలా చదువుతోపాటు మానసిక దృఢత్వంతో నిత్యం క్రమం తప్పకుండా చదవాలని విద్యార్థులకు హితోపదేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం గడ్డం సందీప్,రాధిక, తేజశ్రీ, కరుణ ,ఆబేదా,భవాని, కిరణ్మయి,వీణాశర్మ,చంద్రశేఖర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానిన ఆదుకున్న బిజెపి సీనియర్ నాయకుడు తాడూరి మహేష్ గౌడ్

(వాయిస్ టుడే ప్రతినిధి శరదని శేఖర్ మార్చ్ 2 ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని శరదని రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకుడు తాడూరి మహేష్ గౌడ్ మాజీ ఎంపిటిసి రామ్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. 50 కిలోల బియ్యం వంట సామాగ్రి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది వారితో పాటు శరదని మహేష్ రాజం గారి మహేష్ మొద్దు అనిల్ కర్నాల్లో ప్రశాంత్ మునిగడప నరేష్ అక్కారమ్ హరికృష్ణ స్వామి గౌడ్ బబ్లు గౌడ్ మిగతా తదితరులు నాయకులు పాల్గొన్నారు.